www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 19 జనవరి 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

## పెనికేరు పశు వైద్యశాల తనిఖీ

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని పెనికేరు పశువైద్యశాలను జిల్లా ఉపసంచాలకులు డాక్టర్ కెఎస్‌వివి.ఎస్. మూర్తి, సూపరింటెండెంట్ పి.కిషోర్ బాబు గురువారం సాధారణ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణ పట్ల వారు సంతృప్తిని వ్యక్తపరిచారు. అనంతరం ఆసుపత్రి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. పశువులకు గడ్డి కొరత లేకుండా పెంచేలా రైతులకు అవగాహన, పశువులకు అందిస్తున్న వైద్యసేవలు, మందుల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు, పశువైద్యశాలకు క్రమం తప్పకుండా విధులకు హాజరు, రైతులకు అందుబాటులో ఉంటూ పశువులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ భానుప్రసాద్‌ను ఈ సందర్భంగా వారు అభినందించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి బి.భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి గోతులమయం

- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు
- ఏడిద రోడ్డును అభివృద్ధి చేయాలని వినతి

ప్రజాశక్తి-మండపేట

నిత్యం రద్దీగా ఉండే మండలంలోని ఏడిద రోడ్డు పాడై గోతులమయంగా మారడంతో అటు స్థానికులు, ఇటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ రోడ్డు ఎప్పుడు బాగుపడుతుందాని ఆశగా ఎదురుచూస్తున్నారు. రోడ్డు అధ్వానంగా మారి తరుచూ ప్రమాదాలబారిన పడుతున్న పట్టించుకోనే నాధుడే కరువయ్యాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండపేట నుంచి ఏడిద మీదుగా రాజమహేంద్రవరం దగ్గర కావడం, తాపేశ్వరం రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఏడిద మీదుగా వాహనాదారులు రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాకుండా ఈ రోడ్డులో తాపేశ్వరం మీదుగా వెళ్ళాల్సిన ఆర్‌టిసి బస్సులు, భారీ వాహనాలు వెళతుండటంతో రోడ్డు అంత దుమ్ముమైయంగా మారి ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు అంటున్నారు. సుమారు నాలుగు కిలోమీటర్లు పోడవు ఉన్న ఈ రహదారి పెద్ద పెద్ద గోతులతో దర్శనమిస్తుంది. రాత్రివేళల్లో ఈ గోతులలో పడి వాహనదారులు గాయాల పాలవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా ఏడిద బైపాస్ రోడ్డు జంక్షన్‌లోను సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం, ఈ జంక్షన్‌లోనే భారీ వాహనాలు నిలపుచేస్తుండటం ఏడిద, మండపేట వెళ్లే వాహనదారులకు బైపాస్ రోడ్డులో వేళ్లే వాహనాలు కనబడటంలేదని దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుం దోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు రోడ్డు వెంబడి ఉన్న పంట బోదులు మూసుకుపోవడంతో నీరు పోయే మార్గం లేకపోవడంతో వర్షం వచ్చినపుడు రోడ్లపై నీరు నిలిచి పోవడం ఈ మార్గంలోనే కర్మాగారాలకు వెళ్లే వచ్చే భారీ వాహనాలు రాకపోకలతో తరుచు రోడ్డు మరమ్మత్తులకు గురిఅవుతోందని స్థానికులు అంటున్నారు. కర్మాగారాల నుంచి వెలువడుతున్న బూడిదతో కళ్ల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నామని ప్రయాణికులు చెబుతున్నారు. రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో ప్రయాణికులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

ఛిద్రమైన ఏడిద రోడ్డు

### రాజమహేంద్రవరం వెళ్లేందుకు ప్రధాన రహదారి

మండపేట నుంచి రాజమహేంద్రవరం వేళ్లేందుకు ఈరోడ్డు ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికులు ఈ మార్గంలోనే ప్రయాణిస్తున్నారు. గోతుల కారణంగా ప్రజలు అవస్థ పడుతున్నారు. మండపేట నుంచి ఏడిద, దుళ్ల వరకు ఉన్న రోడ్డుకు అభివృద్ధి చేయాలి.

**-కామన ప్రభాకరరావు, ఎఐసిసి సభ్యులు, ఏడిద**

### రోడ్డు అభివృద్ధికి టెండర్లు పిలిచాం : డిఇఇ

ఈవిషయంపై రోడ్డుభవనాలశాఖ డిఇఇ వై.వెంకటేశ్వరరావును వివరణకోరగా రోడ్డు అభివృద్ధి కోసం టెండర్లు పిలిచామని. ఎవరు కోడ్ చేయాలేదని మరల టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు.

### సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం

ఏడిద నుంచి మండపేట వెళ్లే రోడ్డు గోతులమయం ఉంది. బైపాస్ రోడ్డు జంక్షన్‌లో సిగ్నిల్ వ్యవస్థ లేక, ఈ జంక్షన్‌లోనే భారీ వాహనాలు నిలుపు చేస్తుండటం ఏడిద, మండపేట వెళ్లే వాహనదారులకు బైపాస్ రోడ్డులో వేళ్లే వాహనాలు కనబడటంలేదు. సిగ్నిల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

**-ఎం.వెంకటేశ్వరరావు, స్థానికుడు**

## విద్యా కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి -కొత్తపేట

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్యాపరమైన కార్యక్రమాలపై సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు పి.రాంబాబు, బివివి.సుబ్రహ్మణ్యం, డి.రమేష్ బాబు, డాక్టర్ ఎంఎకె భీమారావులు గురువారం సమీక్ష నిర్వహించారు కొత్తపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో సిఆర్‌ఎంటిలకు రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఎంఇఒ-2 కె.లీలావతి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో వారుమాట్లాడుతూ ముఖ్యంగా సిఆర్‌ఎంటిలు క్షేత్రస్థాయిలో విద్యాపరమైన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నార.విద్యార్థులు 2.0 నందు ప్రతి పాఠశాల ఎన్రోల్ అయ్యే విధంగా చూడాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలకు అందజేసిన లైబ్రరీ పుస్తకాలను ఆన్లైన్ చేయాలని ఫిర్కి యాప్ నందు టీపిడి మాడ్యూల్స్ సంబంధిత ఉపాధ్యాయులు పూర్తి చేసే విధంగా సిఆర్‌ఎంటిలు బాధ్యతలు తీసుకోవాలని ఆయన సూచించారు ప్రస్తుతం విద్యా శాఖలో అమలవుతున్న పథకాలు కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో కొత్తపేట, ఆలమూరు, ఆత్రేయపురం, పి.గన్నవరం, రావులపాలెం అయినవిల్లి మండలాలకు చెందిన సిఆర్‌ఎంటిలు పాల్గొన్నారు.

## సంక్రాంతి కానుకల పంపిణీ

ప్రజాశక్తి- అమలాపురం(అల్లవరం)

ఒఎన్‌జిసి కాకినాడ ఎసెట్ ఆధ్వర్యంలో ఓడలరేవు గ్రామంలో ప్రజలకు సంక్రాంతి కానుకలను గురువారం అందజేశారు. సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సచివాలయం ఆవరణంలో ఒఎన్‌జిసి సమకూర్చిన కుక్కర్, దుప్పటి, ఎనిమిది రకాల నిత్యవసరాలను 1450 కుటుంబాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒఎన్‌జిసి అధికారి సుమంత్, వైసిపి నాయకులు మల్లాడి ఉమామహేశ్వరరావు, చొల్లంగి రాధాకష్ణ, మధుర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు 116 బస్సులు

### జిల్లా కలెక్టర్ హిమాన్శు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

విజయవాడ స్వరాజ్యమైదానంలో ఈ నెల 19న శుక్రవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణకు జిల్లా నుండి సుమారు 116 బస్సులతో జనాభాను తరలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్శు శుక్లా తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్. జవహర్ రెడ్డి అమరావతి నుంచి 26 జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీ సర్వే మూడోదశ ప్రక్రియ నిర్వహణ ఈనామ్ అసైన్డ్ భూముల రీ వెరిఫికేషన్ ఉచిత హక్కుల కల్పన, ప్రధాన జాతీయ రహదారులు రైల్వే లైన్లు భూసేకరణ ప్రక్రియ, మహిళా శిశుసంక్షేమశాఖ, అంగన్‌వాడీ కేంద్రాల ఫంక్షనింగు, అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కొరకు జనాభా తరలింపు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల ద్వారా ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ సంబంధించి భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, దేవాదాయ భూములకు సంబంధించి దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ వారితో సంప్రదింపులు జరిపిన పిమ్మట మరింత పురోగతి రానున్నదని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో భూసేకరణ చేపట్టి అవార్డు తదితర దశలు పూర్తి చేసి భూములను రైల్వే శాఖకు అప్పగిస్తారన్నారు. మూడవ దశ రీసర్వే పనులను సజవుగా నిర్వహిస్తారన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులను చిట్టచివరి లబ్ధిదారుల వరకు అందిస్తారన్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఏర్పాటుచేసిన బస్సుల్లో లైజన్ అధికారి పూర్తి సమన్వయం వహిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి కె.భీమేశ్వర్, సిపిఒ వెంకటేశ్వర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డులు ఎడి కె. ప్రభాకర్, డిపిఒ కృష్ణకుమారి, డిఎంఅండ్‌హెచ్‌ఒ ఎం.దుర్గారావు దొర, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఇ సిహెచ్‌వి.కష్ణారెడ్డి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పథక సంచాలకులు వి.శివశంకర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** విజయవాడలో జరిగే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని దళిత నాయకులు తాతపూడి రాజేష్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అంగరలో తన స్వగృహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండలంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ బహుజన నాయకులు, తదితరులు తరలిరావాలన్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ హిమాన్శు శుక్లా

## గ్రామ కంఠం సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి-కొత్తపేట

సాంకేతిక సమస్యల కారణంగా పలివెల, బిళ్లకుర్రు గ్రామాల గ్రామ కంఠం భూములు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆస్తులుగా పరిగణనలో ఉండేవని రెండు గ్రామాల పెద్దలు తెలిపారు. దీనిపై నోటిఫై కావడంతో ఎంతో కాలంగా సదరు ఆస్తులు అమ్ముకోడానికి వీలుపడకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యను గ్రామస్థులు ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి దష్టికి తీసుకుని వచ్చామన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ సంబంధిత దేవాదాయ శాఖ అధికారులతో ప్రభుత్వంతో తరచు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆ మేరకు గురువారం ఈ గ్రామ కంఠం సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రభుత్వం జిఒ విడుదల చేసిందని ఆయా గ్రామ పెద్దలు తెలిపారు. గతంలో కూడా కొత్తపేట, వానపల్లి, వాడపాలెం గ్రామాల ప్రజలు ఇలాంటి సమస్యనే ఎదుర్కొన్నప్పుడు తానే చొరవ చూపించి పరిష్కరించారని జగ్గిరెడ్డి అన్నారు. ఈ విధంగా సమస్య పరిష్కారానికి కృషిచేసిన చిర్ల జగ్గిరెడ్డిని ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.

ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డిని సత్కరిస్తున్న పలివెల, బిళ్లకుర్రు గ్రామాల ప్రజలు

# అంగన్‌వాడీల కోటి సంతకాల సేకరణ

అమలాపురంలో అంగన్‌వాడీల దీక్షకు మద్దతు తెలుపుతున్న ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధన కోసం 38 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల కొనసాగుతోంది. గురువారం జిల్లాలో అంగన్‌వాడీలు పలు విధాలుగా నిరసన తెలిపారు. ఎంఎల్‌సి ఐవి, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. **అమలాపురం** జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని గురువారం ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు సందర్శించి అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. సమ్మె శిబిరంలో విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకృప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **రాజోలు** డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు నిరవధిక దీక్ష చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజు నోటీసులకు రాజోలు ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు లిఖితపూర్వకంగా గురువారం సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన 12 పాయింట్లు షోకాజ్ నోటీసులకు వివరణ ఇస్తూ అన్ని సెక్టార్ల నుంచి అంగన్‌వాడీలు ఐసిడిఎస్ అధికారులకు రిప్లయి లెటర్లు సమర్పించారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మాకు జీతాలు పెంచి, ఇతర సమస్యలను పరిష్కరిస్తే విధుల్లో చేరడానికి సిద్ధంగా ఉన్నామని అంగన్‌వాడీలు ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు వివరణ ఇచ్చారు. అంగన్‌వాడీల చేపట్టిన దీక్ష శిబిరాన్ని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ వేణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీల లక్ష ఓట్లు మాకు అవసరం లేదు జీతాలు పెంచే ప్రసక్తి లేదు అని మెండి సమాధానం చెప్పిన ప్రభుత్వ సలహాదారు సజ్జలకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీల ఓట్లు లక్ష కాదు కోటి ఓట్లు అని ప్రభుత్వం గుర్తించు కోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు రైతు విభాగం నాయకులు సిహెచ్.సూర్య ప్రకాష్, యూనియన్ నాయకులు అన్నపూర్ణ, రత్న కుమారి,సుబ్బలక్ష్మి, రామలక్ష్మి,వరలక్ష్మి, ప్రకాశమ్మ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల చేస్తున్న సమ్మె కొనసాగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.బలరాం మాట్లాడుతూ అంగన్‌వాడీలతో ప్రభుత్వం తరపున చర్చలు జరిపేందుకు సజ్జల ఎవరని ప్రశ్నించారు. ఎస్మా చట్టానికి భయపడేది లేదని త్వరలో జిల్లాల వారీగా రిలే నిరాహారదీక్షలు చేపడతామన్నారు. అంగన్వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుండా ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అంగన్‌వా కేంద్రాలు తెరిచేది లేదన్నారు. వెంటనే వేతనాలు పెంచుకున్నట్లు మరో జీవో ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడిలు పాల్గొన్నారు. **మామిడికుదురు** అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. ఎస్మా ప్రయోగించిన, షోకాజ్ నోటీస్ లు జారిచేసినా ఆగేది లేదంటూ లిఖిత పూర్వక సమాధానం ఇస్తున్నారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా నగరం సర్పంచ్ జాలెం రమణ కుమారి శిబిరాన్ని సందర్శించి సంతకం చేసి మద్దతు తెలిపారు. **ముమ్మిడివరం** సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు టిడిపి అండగా ఉంటుందని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు హామీనిచ్చారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్ష, కార్యదర్శులు జయ లక్ష్మి, దుర్గా మల్లేశ్వరీల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు శిబిరాన్ని నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ దాట్ల సుబ్బరాజు నాయకత్వంలో మాజీమంత్రి రామచంద్రరావు మరియు టిడిపి నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సిడిపిఒ కార్యాలయానికి ర్యాలీగా అంగన్‌వాడీలు వెళ్లి ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు రిప్లై ఇచ్చారు. అనంతరం జగనన్నకు చెబుదాం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి సంతకాలను సేకరణ చేపట్టారు. ఈ దీక్షల్లో టిడిపి నాయకులు నాగిడి నాగేశ్వరరావు, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, మిమ్మితి చిరంజీవి తదితరులతో పాటు అంగన్ వాడి సెక్టార్ లీడర్ ధనలక్ష్మి, జి.శ్రీదేవి, గాలి మంగాయమ్మ, వి.తలుపులమ్మ, ఎన్.విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా రామచంద్రపురంలో అంగన్‌వాడీలు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో రామచంద్రపురం, కె.గంగవరం మండలాలకు చెందిన 400 మంది అంగనవాడీలు మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నా లో జిల్లా కార్యదర్శి నూకల బలరామ్, అంగనవాడి జిల్లా కార్యదర్శి ఎం.దుర్గమ్మ, ప్రాజెక్టు అధ్యక్షురాలు వి. వీరలక్ష్మి, ఆధ్వర్యంలో రెండు మండలాలు నుంచి అంగన్‌వాడీలు దీక్షా శిబిరానికి చేరారు. మిగిలిన షోకాజ్ నోటీసులకి టెంట్‌లోనే అంగన్‌వాడీలు సమాధానాలు రాసి ఆఫీస్ కి ర్యాలీగా వెళ్లి సిడిపిఒ వరహాలక్ష్మికి అందజేశారు. సమ్మెలో అంగన్‌వాడీ నాయకులు వాసంశెట్టి సూర్యకుమారి, కె.విజయలక్ష్మి, జి..శ్రీదేవి, కె..జహరా మరియు రెండు మండలాల అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. **కొత్తపేట** పోరాడితేనే ఏ సంఘమైన ఏ సంస్థ అయినా హక్కులను సాధించుకోవచ్చునని అంగన్‌వాడీల నాయకురాలు వెంకట లక్ష్మి సూర్య కళ పిలుపునిచ్చారు. తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీస్ బదులుగా కొత్తపేట అంగన్‌వాడీ కార్యకర్తలుకోటి సంతకాలతో జగన్ అన్నకు చెబుదాం నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిరసన శిబిరం లో సిఐటియూ పిలుపుమేరకు తమ డిమాండ్లు నెరవేర్చా లని నినాదాలు చేశారు అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పి.వెంకటలక్ష్మి, కె.సూర్యకళ తదితరులు మాట్లాడారు. అంగన్‌వాడీలకు కొత్తపేట పంచాయతీ పాలకవర్గం తరపున సర్పంచ్ జయలక్ష్మి, భాస్కరరావు, ఉప సర్పంచ్ శ్రీనివాసరావులు రూ.3వేలు, ఆలమూరు బార్ అసోసియేషన్ ట్రెజరర్ విజయ ప్రసన్న వెర్రియ్య రూ.4వేలు అంగన్‌వాడీలకు అందించారు. నాలుగు మండలాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రాజులులో అంగన్‌వాడీల శిబిరంలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి

షోకాజ్ నోటీలకు లిఖితపూర్వక వివరణ ఇస్తున్న రాజోలు ప్రాజెక్ట్ పరిధి అంగన్‌వాడీలు

రామచంద్రపురంలో షోకాజ్‌నోటీలను సమాధాలను ఇస్తున్న అంగన్‌వాడీలు

మామిడికుదురులో అంగన్ వాడీలకు మద్దతుగా సంతకం చేస్తున్న నగరం సర్పంచ్

మండపేటలోని అంగన్‌వాడీల శిబిరంలో మాట్లాడుతున్న ఎన్.బలరాం

### కార్టూ'నిజం'





## వైసిపి బలోపేతానికి కృషి: రమణారావు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సిఎం జగన్ సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తూ, వైసిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ఆ పార్టీ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు. చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటలో గురువారం ఆయన తన అనుచర, వైసిపి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుంచి వ్యయ ప్రయాసల కోర్చి పార్టీ అభివృద్ధికి అభ్యర్థుల విజయానికి కష్టపడి అప్పటినుంచి ఇప్పటి వరకూ పనిచేస్తున్నానని అన్నారు. అయినప్పటికీ పార్టీ అధిష్ఠానం తనకు సముచిత స్థానం ఇవ్వలేదని పేర్కొన్నారు. అమలాపురం నియోజకవర్గం నుంచి కష్టపడి గెలిపించిన నాయకుడు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తనను పార్టీ కార్యకర్తలను దూరం పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నా పార్టీపై ఉన్న మక్కువతో పార్టీలోనే కొనసాగుతున్నానని అన్నారు. తాను సంపాదించిన సంపాదనలో కొంత కష్టాల్లో ఉన్న పేదలకు ఆర్థిక సాయం అందజేస్తున్నానని అన్నారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా జగన్ ను మళ్లి సిఎంగా చేసేందుకు కష్టపడి పనిచేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. అలా కాకుండా సిట్టింగ్‌కే మళ్లీ టిక్కెట్టు కేటాయిస్తే తమ కార్యాచరణను త్వరలో వెల్లడిస్తామని అన్నారు. అయితే స్థానికులకే అమలాపురం టిక్కెట్టు కేటాయించాలని అటువంటి పరిస్థితుల్లోనే తామంతా పార్టీకి కట్టుబడి పని చేస్తామన్నారు. అమలాపురం అసెంబ్లీ వైసిపి టిక్కెట్ స్థానికులకే ఇవ్వాలని లేని పక్షంలో సహకరించేది లేదని వైసిపి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.





సమావేశంలో మాట్లాడుతున్న 'గుడ్‌సీడ్' ఫౌండర్, వైసిపి నేత కుంచే రమణారావు

## బాధిత కుటుంబానికి నిత్యావసరాల అందజేత

ప్రజాశక్తి -మామిడికుదురు

మొగలికుదురు బడుగువారి పేటలో బడుగు వెంకటరమణ ఇంటిలో మంగళవారం ఇన్వెర్టర్ ఫైర్ కారణంగా ఇల్లు కాలిపోవడంతో కుటుంబం నిరాశ్రయులయినారు బాధిత కుటుంబానికి గురువారం ఎపిఎస్‌సిడబ్ల్యూఎ మామిడికుదురు మండల శాఖ కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి 25కేజీ బియ్యం, దుస్తులు, వంటసామాగ్రి, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కారుపల్లి కళ్యాణ్ బాబు, సంఘ సభ్యులు బయ్య మోహన్ రావు, సాధనాల సత్యనారాయణ, జిడ్డి సుబ్బరాజు, తాడి శుభానంద్ తదితరులు పాల్గొన్నారు.

మొగలికుదురులో బాధిత కుటంబానికి నిత్యావసరాల పంపిణీ

జి.అగ్రహారంలో సుభాష్ ను సన్మానిస్తున్న పెద్దిరెడ్డి రాము తదితరులు

## యువనేత సుభాష్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం పట్టణానికి చెందిన యువ నాయకులు వాసంశెట్టి సుభాష్, ఈదరపల్లి ఎంపిటిసి సభ్యుడు అడపా సత్తిబాబు అతి త్వరలో టిడిపిలో చేరనున్నారు. ఈ సందర్భంగా వారికి ఆహ్వానం పలుకుతూ అమలాపురం నియోజకవర్గం సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు పెద్దిరెడ్డి రామచంద్ర రావు ఆధ్వర్యంలో వారిని పూలమాలతో ఘనంగా సత్కరించారు. గురువారం అమలాపురం మండలం గున్నేపల్లి అగ్రహారంలో సుభాష్ టిడిపిలో చేరుతున్న సందర్భంగా టిడిపి, జనసేన పార్టీ ముఖ్య నాయకులను కలిశారు.కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి సూర్య చంద్రరావు, సాకూరు మాజీ సర్పంచ్ సొల్లంగి సాయిబాబు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి శ్రీరామ్‌మూర్తి, కేతా వీరాస్వామి, కుడుపూడి నారాయణమూర్తి, సొల్లంగి సాయిబాబా, విత్తనాల ప్రసాదు, కేత వెంకటేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

# నేరాలు ఘోరాలు

## భర్తను హత్య చేసిన భార్య ప్రియుడు

**ప్రజాశక్తి - పిఠాపురం**

మండలంలోని విరవాడ గ్రామంలో ఈ నెల 10న జరిగిన హత్యకు అక్రమ సంబంధమే కారణమని, భార్య ఆమె ప్రియుడు కలిసి భర్త ఎస్.చిన్న అప్పారావును హత్య చేసినట్లు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక విలేకరులతో గురువారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మతుడు విరవాడ గ్రామంలో ఇటుక బట్టీలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, 10వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో అప్పారావు హత్యకు గురైనట్లు మతుని సోదరి నాగ మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఎస్‌డిపిఒ పడాల మురళీ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో నాలుగు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మురంగా గాలించడం జరిగిందన్నారు. అయితే ఈకేసులో నిందితులైన నురుకుర్తి సురేష్, సిద్ధాంతపు చిన్నారి(మతుని భార్య) ఇద్దరిని గురువారం చెందుర్తి జంక్షన్ వద్ద గల దుర్గమ్మ గుడి వద్ద అరెస్టు చేశామన్నారు. తమ దర్యాప్తులో నిందితులు ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం మతుని భార్య సిద్ధాంతపు చిన్నారికి, నిందితుడు నురుకుర్తి సురేష్‌కు 4 ఏళ్ల క్రితం ఖమ్మం జిల్లాలో ఇటుకలబట్టీలో పనిచేసేటప్పుడు ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి అక్రమ సంబంధానికి దారితీసిందన్నారు. విషయం తెలిసిన అప్పారావు తన భార్య చిన్నారిని తీసుకుని ఇంటికి వచ్చేసి 3 ఏళ్లుగా విరవాడ గ్రామ శివారులో ఇటుక బట్టీ వద్ద కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. నిందితుడు ఎస్.సురేష్ విరవాడ కూడా వస్తుండడంతో చూసిన తన భార్యను మందలిస్తుండడంతో భర్త తన అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఉద్దేశంతో తనభర్తను చంపి ఇద్దరూ ఎక్కడికైనా పారిపోవాలనే ఉద్దేశంతో ఓ పథకం ప్రకారం చిన్నారి చెరుకు నరికే కత్తిని కొని గోలు చేసింది. వీరిద్దరూ ముందుగానే నిర్ణయించుకున్న ప్రకారం నిందితుడు సురేష్ 10వ తేదీ రాత్రి అప్పారావు ఇంటికి వచ్చాడు. అప్పటికే నిద్రిస్తున్న అప్పారావును ఇంటిలో దాచి పెట్టిన కత్తితో వారిద్దరూ నరికి హత్య చేశారని తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తిని, రక్తపు మరకలు గల దుస్తులు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్ఐ గుణశేఖర్, సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాశక్తి - పిఠాపురం**

స్థానిక బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం ప్రాంతంలో నివసిస్తున్న జోగా త్రిమూర్తులు(70) ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా బైపాస్ రోడ్డు విరవాడ జంక్షన్ వద్ద కత్తిపూడి నుంచి కాకినాడ వెళుతున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో త్రిమూర్తులు తీవ్రంగా గాయపడడంతో, హైవే అంబు లెన్స్‌లో పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నేపథ్యంలోనే పరిస్థితి విషమించి ఆ వృద్ధుడు మృతి చెందాడు. పిఠాపురం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

## దాడి చేసిన సంఘటనపై కేసు

**ప్రజాశక్తి - కరప**

మండలంలోని నడకుదురు, గురజానపల్లి రోడ్డు మార్గంలో ఈనెల 17వ తేదీన ఒక వ్యక్తి పై మరో వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఈ నెల 17వ తేదీ రాత్రి సుమారు 10 గంటలకు నడకుదురు గ్రామంలో గురజానపల్లి గ్రామం వెళ్లే రోడ్డులో ఉన్న జగనన్న జలధార వాటర్ ప్లాంట్ వెనుక వైపు ఉన్న సిమెంట్ బల్లలపై మర్రి గిరీష్ కుమార్, అతని స్నేహితులు కొల్లు రామ్ మోహన్, యండమూరు అశోక్ లు మద్యం తాగు తున్నారు. మద్యం సేవిస్తున్న సంఘటనను గమనించి పాత గొడవలు దృష్టిలో పెట్టుకుని వందే రాం బాబు వాళ్ళ దగ్గరకు వెళ్ళి, గిరీష్‌తో వాదనకు దిగాడు. వారి ఇద్దరి మధ్య మాట మాట పెరిగి గొడవ జరగడంతో రాంబాబు కత్తితో దాడి చేయగా గిరీష్ కుడి కాలు మోకాలు క్రింది భాగంలో బలమైన గాయమైంది. ఘటనపై బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్**

మామిడాడ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నాగార్జున రాజు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన ప్రకారం మామిడాడ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయి స్తు న్నట్టు తనకు వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బ ందితో గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు తెలి పారు. దాడుల్లో వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతను వద్ద నుం చి 22 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్**

ధవళేశ్వరంలోని స్థానిక రామపాదాల రేవు వద్ద గుర్తు తెలియని 40 సంవత్సరాలు వయసు గల మృతదేహం గోదావరిలో తేలింది. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై ధవళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేశారు.

## 20 లీటర్ల సారా స్వాధీనం

**ప్రజాశక్తి - పెద్దాపురం**

మండలంలోని మరలావ గ్రామంలో గురువారం నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. ఈ దాడుల సందర్భంగా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు.పెద్దాపురం స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో తప్పించి తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయునికి మాతృ వియోగం

**ప్రజాశక్తి-కొత్తపేట**

సీనియర్ పాత్రికేయుడు జగత శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు) మాతృమూర్తి సూర్యకాంతం (85) బుధవారం రాత్రి మృతి చెందారు. సూర్యకాంతంకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. సూర్యకాంతం పార్థీవ దేహాన్ని గురువారం ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు .

# డ్వాక్రా రుణాలపై వడ్డీ రాయితీ

**ప్రజాశక్తి-అమలాపురం**

నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు నిర్మాణాల కొరకు లబ్ధిదారులైన స్వయం సహాయక సంఘాల్లో మహిళలు తీసుకున్న రూ.35 వేలు రుణాలపై వడ్డీ భారం లేకుండా వడ్డీ రాయితీ ఒదించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నవరత్నాలు పేదలందరూ ఇల్లు నిర్మాణంలో భాగంగా ఎస్‌హెచ్‌జి సంఘాల్లోని పేద అక్క చెల్లెమ్మలు ఇంటి నిర్మాణానికి అదనంగా మొదటి దశలో పొందిన రుణం రూ.35 వేలపై వడ్డీ రీయింబర్స్‌మెంట్ మొదటి దశ నిధులను బటన్ నొక్కి లబ్ధిదారు మహిళల ఖాతాలకు ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో జమ చేశారు. ఈవీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు స్వగృహ సృష్టి అనేది రాష్ట్ర సిఎం జగన్ ఇచ్చిన వరంగా భావించాలన్నా రు. పేదలకు అండగా నిలిచి వారి సొంతింటి కలను సాకారం చేస్తూ నవరత్నాలు పేదలందరికీ లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా పొందిన ఎస్‌హెచ్‌జి రుణాలపై వడ్డీ రీయింబర్స్‌మెంట్ కూడా అమలు చేయడం జరుగుతోందన్నారు. పేదల సొంతింటి కల సాకారం కావాలన్న తపనతో స్థలాలు ఉచితంగా అందించడమే కాకుండా రూ.15వేలు విలువగల ఇసుకను ఉచితంగా అందించడంతో పాటు రూ.15 వేల విలువల సామగ్రి ఇంకా ఇతరత్రా నిర్మాణ సామాగ్రి తక్కువ ధరకే అందించడంతోపాటు స్వయం సహాయక సంఘాలద్వారా పొందిన రూ.35 వేలపై కూడా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను అందించి శాశ్వత చిరునామా కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కు తుందన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ మొదటి దశలో రూ.35వేలు రుణాలు పొందిన లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట క్రింద 6,796 మంది లబ్ధిదార మహిళలకు రూ.89,24,081లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పథక సంచాలకులు వి.శివశంకర్ ప్రసాద్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు శ్రీనివాసరావు, డిపిఎం విజయ్ కుమార్, లబ్ధిదార మహిళలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు

# నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

## మండలపరిషత్ సమావేశంలో ఎంపీ బోస్

**ప్రజాశక్తి-రామచంద్రపురం**

నియోజకవర్గంలో దుర్వినియోగం అవుతున్న స్త్రీ నిధి గ్రామ సమైక్య నిధులపై విచారం చేపట్టాలని, అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల సర్వసభ్య సమావేశంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అధికారులకు సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం, బడ్జెట్ సమావేశం ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోసు స్త్రీ నిధి దుర్వినియోగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు నిధులు సక్రమంగా బ్యాంకులకు చేరడం లేదని మధ్యవర్తులు నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు తమ దష్టికి వచ్చిందన్నారు. గ్రామస్థాయి నుంచి వీటిపై విచారణ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇప్పటికే కె.గంగవరం మండలంలోని బ్రహ్మపురి గ్రామంలో రూ.12 లక్షల వరకు జరిగాయని సమావేశంలో ఆయన వివరించారు. అదేవిధంగా గ్రామాలలో ఇళ్ల పట్టాలు ఇచ్చి నాలుగేళ్లయిన ఎప్పటికీ స్థలాలు చూపించలేదని వెంకటాయ పాలెం సర్పంచ్ యల్లమెల్లి సతీష్ కుమారితో పాటు పలువురు సభ్యులు సభలో రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా పలుచోట్ల లెవలింగ్ లు పూర్తికాలేదని, కొన్నిచోట్ల ఇంకా స్థలాలు ఇవ్వాలని సమావేశంలో అధికారులకు తెలిపారు. అదేవిధంగా గ్యాస్ బండపై అదనంగా రూ.70లు వసూలు చేస్తున్నారని దీనిపై చర్యలు చేపట్టాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో స్థానిక తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనకు గ్యాస్ సిలిండర్ వేసి రూ.70 అదనంగా అడిగారని దీనిపై జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడుతానని వివరించారు. అదేవిధంగా ఆడుదాం ఆంధ్ర నిధులపై తమకు సమాచారం లేదని పలువురు ప్రజాప్రతినిధులు సమావేశంలో తెలిపారు. జిల్లాస్థాయి అధికారులను మండల సమావేశాలకు పిలవడం వల్ల పలు సమస్యలు పరిష్కరించుకోవచ్చునని ఎంపీ బోసు సమావేశంలో వివరించారు. చర్చలతో చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని సమస్యల మీద చర్చించాలని ఆయన సూచించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో జరిగే కార్యక్రమాలను ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా వివరించాలని సర్పంచ్, ఎంపిటిసి సభ్యులకు గ్రామాల్లో మంజూరైన ఇల్లు స్థలాలు, పట్టాల విషయంపై పూర్తిగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. సమావేశంలో. మండల ప్రత్యేక అధికారి ఎం.రాజు, తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, ఇంఛార్జి ఎంపిడిఒ సలాట్ రాజు, ఎఒ సుబ్రహ్మణ్యం, సిడిపిఒ వరాహ లక్ష్మి, హౌసింగ్ ఎఇ లంకా సత్యనారాయణ, పిఆర్ ఎఇ ఏసురత్నం, విద్యుత్ శాఖ ఎఇ యేసు రాజు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు కార్యక్రమానికి హాజరయ్యారు.

మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బోస్

# పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

**ప్రజాశక్తి-యంత్రాంగం**

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచ్‌లకు, కార్యదర్శులకు గురువారం శిక్షణ ఇచ్చారు. వివరాలుఇ వి..

**ఉప్పలగుప్తం** 2024-25 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచ్‌లకు కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఎంపిడిఒ కార్యాలయంలో రెండు రోజులపాటు ఇచ్చే శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఎంపిడిఒ కెవి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన శిక్షణ కార్యక్రమంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక తయారీలో ముఖ్యాంశాలను వివరించారు. సహజ వనరులు మానవ వనరులు ఆర్థిక ప్రణాళిక కార్యాచరణ కమిటీలపై శిక్షణను ఇచ్చారు. శిక్షణ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు పాల్గొని గ్రామపంచాయతీలలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రణాళికా బద్దంగా అభివద్ధి చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో సర్పంచ్‌లు జిన్నూరి వెంకటేశ్వరరావు, కుంచే బుల్లియ్య, యర్రంశెట్టి రామచంద్రరావు, నల్లా బాపండి, కుంచే చిట్టికుమారి, ఇసుకపట్ల జయమణి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** గ్రామాల అభివద్ధి పై. మండల పరిషత్ కార్యాలయములో గురువారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 24-25 సంవత్సరం సంబంధించి, జిపిడిపి మరియు బిపిడిపి, తయారు చేయుటకు మండలంలోని 17 గ్రామాల సర్పంచులు, ఉప-సర్పంచులు, ఎంపిటిసి సభ్యులతో, కార్యదర్శులతో, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీ రింగ్ అసిస్టెంట్లతో ఎంపిడిఒ నాతి బుజ్జి, పంచాయతీ విస్తరణ అధికారి డి.శ్రీనివాస్, పరిపాలనాధికారి, టి.వి.సురేంద్ర రెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి కుండ అన్నపూర్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయ తీలకు ప్రజలకు అతి చేరువలో ఉన్న స్థానిక ప్రభుత్వాలు బట్టి స్థానిక ప్రభుత్వాలు ప్రజా అవసరాలను గుర్తించి, వాటిని తీర్చడంలో ముందుంటాయని తెలియజేశారు కార్యక్రమ ములో ఎంపిడిఒ నాతి బుజ్జి మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజల కనీస అవసరాలైన తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్లు మరియు మురుగు నీటి కాల్వల నిర్వహణ వంటి సౌకర్యాలు కల్పించ డంపై ప్రధానంగా దృష్టి సారించి తగిన ప్రణాళికాలు తయారు చేసుకోవాలన్నారు. కార్యక్ర మములో సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు, మరియు ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు. **కాట్రేనికోన** గ్రామా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి ), బ్లాక్ పంచాయతీ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి ప్రణాళికల పై జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కాట్రేనికోన నందు శిక్షణ కార్యక్రమము నిర్వహిం చారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎస్.వెంకటాచలం, విస్తరణాధికారి కె.కామేశ్వరరావు పరిపాలనాధికారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిపి, ఎంపిటిసి సభ్యులు మరియు వార్డు మెంబర్లు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు మరియు సచివాలయ సిబ్బంది మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

ఉప్పలగుప్తంలో సర్పంచులకు శిక్షణిస్తున్న కార్యదర్శి

# ఎన్‌టిఆర్ ఆశయాలు ఆదర్శనీయం

చొప్పెల్ల వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి శ్రేణుల నివాళి

**ప్రజాశక్తి-యంత్రాంగం**

టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు గురువారం నిర్వహించారు. పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ఆశయాలు ఆదర్శనీయమని అన్నారు.

**మండపేట** స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటం, విగ్రహానికి, స్థానిక కరాచి సెంటర్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ఆలమూరు** చొప్పెల్ల ఎఆర్‌కె ప్లాజా ఎదురుగా ఉన్న , ఆలమూరు బస్టాండ్ సెంటర్లోని ఎన్‌టిఆర్ విగ్రహాలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పెనికేరు, పెదపల్ల సెంటర్లో ఎన్‌టిఆర్ చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు పుష్పాంజలి ఘటించారు. **కపిలేశ్వరపురం** అంగరలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ని అమలాపురం పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్ తదితరులు, కపిలేశ్వరపురం, వెదురుమూడి, వల్లూరు, కాలేరు, నేలటూరు, కేదర్లంక తదితర గ్రామాల్లో కూడా టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. . **మామిడికుదురు** మామిడికుదురు సెంటర్ లో మండలశాఖ అధ్యక్షులు మొలేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెడ్‌పి మాజీ చైర్మన్ నామన రాంబాబు తదితరులు ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. **కాట్రేనికోన** మండల పరిధిలోని చెయ్యేరు అగ్రహారంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు నివాళులు అర్పించారు. కార్యక్రమంలోఇసుక పట్ల వెంక టేశ్వరరావు, జనిపల్లి సోమన్న,సర్పంచ్ చెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టె, పాలు పంపిణీ చేశారు స్థానిక బస్టాండ్ సెంటర్ వ ద్ద ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ దాట్ల సుబ్బరాజు మరియు మాజీ ఎంఎల్ఎ చిక్కాల రామ చంద్రారావు తదితరులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. **ఉప్పలగుప్తం** బాలయోగి పార్క్ లో గల ఎన్ టి ఆర్ విగ్రహానికి, గొల్లవిల్లి సెంటర్ లో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి మాజీ ఎంపీ ఎజెవి బుచ్చి మహేశ్వర రావు, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మి నారాయణ తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. **అమలాపురం** పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో సినిమా రోడ్ లో గల టాక్సీ స్టాండ్ సెంటర్ వద్ద ప్రత్యేక శిబిరము ఏర్పాటు చేసి ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఆయన సుమారు 500 మందికి భోజనాలు ఏర్పాటు చేసి పేదలకు అందజేశారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ ఎంఎల్ఎ అయి తా బత్తుల ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు. గణేష్ నగర్ కాలనీలోనూ కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో కొత్తపేట మండల టిడిపి నాయకులు పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.. **ముమ్మిడివరం** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు

మండపేటలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ

మామిడికుదురులోఎన్‌టిఆర్ చిత్రపటంవద్ద టిడిపినేతల నివాళి

కొత్తపేటలో ఏరియా ఆస్పత్రిలో రొట్టె, పాలు అందజేత

కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**ప్రజాశక్తి-ఉప్పలగుప్తం**

గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన 1997- 98 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక గురవారం జరిగింది. 26 ఏళ్ల తరువాత వారంతా కుటుంబ సమేతంగా అపూర్వ కలయిక కార్యక్రమానికి విచ్చేసి పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజంతా విందు వినోదాలతో ఆటపాటలతో ఆనందంగా ఉల్లాసంగా గడిపారు. ఒకరి యోగక్షేమాలను ఒకరు తెలుసుకుని ఆనందాలను పంచిపుచ్చుకున్నారు. తాము పాఠశాలలో చదువుకున్న రోజుల్లో అలనాటి తీపి జ్ఞాపకాలను అల్లరి పనులను నెమరు వేసుకుని ఉల్లాసంగా గడిపారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయుల మతికి ఘన నివాళులర్పించారు. అలాగే తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తములుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు మోటూరి సుబ్రహ్మణ్యం, గరిమెళ్ళ శేషగిరిరావు, అంబటి సత్యనారాయణ, రంకిరెడ్డి కాశి విశ్వనాథ్, ఆకుల నాగేశ్వరరావు తదితరులను సత్కరించారు. పూర్వ విద్యార్థులు కోడూరి పళ్ళంరాజు, నాగిరెడ్డి రాంబాబు, నిమ్మకాయల లల్లీ, సుందరనీడి నాగేశ్వరరావు, సలాది తాతారావు,మారిశెట్టి నాగ కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 'ది న్యూ లైఫ్'లో సేవా కార్యక్రమాలు

**ప్రజాశక్తి-అయినవిల్లి**

యువనేత జియంసి బాలయోగి చారిటబుల్ సొసైటీ అయినవిల్లి మండల కన్వీనర్ అక్కిశెట్టి దుర్గారావు పుట్టినరోజు సందర్భంగా 'ది న్యూ లైఫ్ సెంటర్'లో అక్కిశెట్టి అభిమానులు ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా వారియర్స్ గంగుమళ్ళ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారందరికీ వస్త్రాలు, దుప్పట్లు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. సేవా కార్యక్రమాల్లో అల్లం చిన్న తాసు, పోలిశెట్టి దేవి సతీష్, రుద్రాక్షల ప్రసాద్, బండారు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సోంపల్లి సర్పంచ్ కు పితృ వియోగం

**ప్రజాశక్తి-రాజోలు**

సోంపల్లి గ్రామ సర్పంచ్, వైసిపి రాజోలు మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు తండ్రి కట్టా సత్యనారాయణ (78) గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన గతంలో మునసబుగా, ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పదవీవిరమణ చేశారు. సోంపల్లి పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ భవనాలకు తన సోదరులతో కలిసి స్థలాలు దానం చేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సత్యనారాయణ పార్థీవ దేహాన్ని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్ రావు, రాజోలు నియోజకవర్గా నికి చెందిన వైసిపి నాయకులు, వివిధ పార్టీల నాయకులు సందర్శించి ఘన నివాళులు అర్పించారు.

# యానాం వార్తలు

## అవుట్ సోర్సింగ్ సిబ్బందికి సంఘీభావం

**ప్రజాశక్తి - యానాం**

వేతన బకాయిలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని యానాం ప్రభుత్వ ఆరోగ్యశాఖ అవుట్‌సోర్సింగ్ సిబ్బంది చేపట్టిన నిరసన గురువారం 16వ రోజుకు చేరింది. స్థానిక డిఎంకె పార్టీ నాయకుడు అరదాడి పోసియ్య, దరియాలతిప్ప యూత్ నాయకుడు లంకే జాన్‌లు సిబ్బందికి సంఘీభావం తెలిపారు. సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 40 మంది విధులు బహిష్కరించడంతో ఆసుపత్రిలో అపరిశుభ్రత నెలకొంది. ఈ విషయమై ఆరోగ్యశాఖ డైరెక్టరుతో మాట్లాడినట్లు డిప్యూటీ డైరెక్టర్ టి. రవిశంకర్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

**ప్రజాశక్తి - యానాం**

గిరియంపేట గ్రామానికి చెందిన మల్లాడి గంగాద్రి తన బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఈనెల 14న దరియాలతిప్ప రోడ్డులో పట్టుకున్నట్లు ఎస్ఐ కట్టా సుబ్బరాజు తెలిపారు. దానిలో రూ.6,500 ల విలువ గల 28 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గురువారం దానిని ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌కు అందజేశామన్నారు.

## ఆర్‌సిపిఐ నూతన కమిటీ ఎంపిక

**ప్రజాశక్తి-అమలాపురం రూరల్**

ఈదరపల్లి అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో గురువారం ఆర్ సిపిఐ నూతన కమిటీని రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రంబాల సతీష్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకున్న జిల్లా కార్యదర్శి ముత్తబత్తుల నాగమణి, కమిటీ సభ్యులు కొట్టాల వెంకటరెడ్డి తదితరులకు అభినందనలు తెలిపారు.

## మిగులు బడ్జెట్‌కు మండల పరిషత్ ఆమోదం

**ప్రజాశక్తి-రామచంద్రపురం**

మండల పరిషత్ బడ్జెట్ సమావేశం మిగులు బడ్జెట్‌తో ఆమోదం పొందింది. గురువారం జరిగిన రామచంద్రపురం మండల బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం చదివి వినిపించారు. మొత్తం బడ్జెట్ రూ.59కోట్ల96 లక్షల36 వేలుగా రూపొందించారు. బడ్జెట్ అంచనా చెల్లింపులు రూ.59,95,94,100 గా చూపించారు. ఆదాయం వ్యయం మధ్య వ్యత్యాసం రూ.41,900 లు మిగులు బడ్జెట్ గా రూపొందించారు. మండల పరిషత్ సమావేశం ఈ బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించింది.

**CHANGE OF NAME**

I, VARANASI VIJAYA LAKSHMI W/o. Varanasi Krishna Sai Kumar, D.No.65-17-28, Kanaka Maha Lakshmi Street, Dwarakanagar, Kakinada, Kakinada Dist, A.P. I have changed my name from VARANASI ANANTHA VIJAYA LAKSHMI (Old name) to VARANASI VIJAYA LAKSHMI (New name) hence forth I am being called VARANASI VIJAYA LAKSHMI W/o. Varanasi Krishna Sai Kumar, for all purposes.

**IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM**
**M.O.P.128/2020**

**Between:**
Karri Naga Lakshmi...Petitioner
**And:**
Koppisetty Venkateswara Rao & 3 others ...Respondents

**NOTICE**

To,
**R-1:Koppisetty Venkateswara Rao**
S/o. Nageswara Rao,
Hindu, aged 34 years,
R/at Mummidivaram Village,
East Godavari District.

Please take notice that the above-named petitioner herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **23-01-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **23-01-2024** at **10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
**B. RAMA GOPALA RAJU,**
**CH. GEETHA,**
Advocates
Narsipatnam,
Anakapalli District.

**మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A. 574/2023, O.S. 182/2023**

బిట్వీన్:
బందం చిరంజీవి -పిటిషనర్/ప్రతివాది
మరియు
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 41 సంIIలు, మిరపకాయల వీధి, పిఠాపురం. -రెస్పాండెంట్/ప్రతివాది

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 30-01-2024వ తేదీకి పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు **ది. 30-01-2024వ తేదీ ఉదయం గంII 10.30లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కావున తెలియచేయడమైనది.

**ఎ.వి.కోటేశ్వరరావు,** అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866189838

**మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. 182/2023**

బిట్వీన్:
బందం చిరంజీవి -వాది
మరియు
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 41 సంIIలు, మిరపకాయల వీధి, పిఠాపురం. -ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 30-01-2024వ తేదీకి పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు **ది. 30-01-2024వ తేదీ ఉదయం గంII 10.30లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కావున తెలియచేయడమైనది.

**ఎ.వి.కోటేశ్వరరావు,** అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866189838

**డాక్యుమెంట్ పోయినది**

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కానూరు అగ్రహారం గ్రామానికి చెందిన హరిదాసు ఏసుబాబు కు గ్రామంలో రి.స. నెం. 24/4 లో 84 చుIIగII స్థలం **డాక్యుమంట్ నెం. 6651/2018** తీసుకొని కానూరు నుండి నిడదవోలు వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
**హరిదాసు ఏసుబాబు**
**S/o. హరిదాసు సత్యనారాయణ**
**కానూరు అగ్రహారం గ్రామం**
**పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా**
**సెల్: 9393887593**

**PUBLIC NOTICE**

I have shares of KIRLOSKAR OILS AND KIRLASKAR ENGINEERS INDIA LIMITED and DEEPAK FERTILIZERS AND PETROCHEMICAL LIMITED and few more shares. For the purpose of making D-mart account of the said shares, on 6-1-2024 my son left for Share consultant office along with Original Share Certificates. My son was carrying shares in a bag while on the way he lost the said bag containing shares on the main road Peddapuram. No matter how hard we searched, we could not find the bag. So if any one finds the bag of the respective shares. I can give suitable remuneration to the following address.

**KAPAGANTI SUBRAHMANYAM**
**S/o. Anjaneyulu, Varjulavari Street**
**Peddapuram - 533437**
**Cell: 9290277777**

**పబ్లిక్ నోటీసు**

నా క్లయింటు కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట, గైగోలుపాడు, వినాయక టెంపుల్, డోర్ నెం. 3-89 కాపురస్తులు **కాకర రాజు గారి భార్య కాకర సంతోషి** ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా, కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం, డోర్ నెం. 1-62 గ్రామ కాపురస్తులు బడుగు సూర్యప్రకాష్ గారి కుమార్తెలు అనగా బొల్లం ప్రసాద్ గారి భార్య 1. బొల్లం రమాదేవి, జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామం, ఎస్సీ కాలనీ, డోర్ నెం. 5-66/1 కాపురస్తులు కానేటి లచ్చబాబు గారి భార్య, 2. కానేటి సుశీల గార్ల ద్వారా పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన తిమ్మాపురం గ్రామపంచాయతీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం. 326, పూర్వం డోర్ నెం. 1-211 ప్రస్తుత డోర్ నెం. 2-11, అసెస్మెంట్ నెం. 129 చెందిన రెండు ప్రతులుగా గల 129.93 చIIగIIలు లేక 108.63 చIIమీIIలు స్థలము అందలి ఆర్.సి.సి. డాబా ఇల్లు క్రయం చేయదలచి నా క్లయింటు అగ్రిమెంటు చేసుకొనియున్నారు. ఎవరికైనా సదరు ఆస్తి క్రయంపై ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న ఎడల తగు ఆధారములతో వారం రోజులలోపు లిఖిత పూర్వకంగా చేయవలసిందిగా కోరడమైనది.

**గుడిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు**
**అడ్వకేట్, డోర్ నెంబర్: 12-2-141,**
**శ్రీ కుంతి మాధవస్వామి గుడి వీధి,**
**పిఠాపురం, సెల్: 8121678123**